# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 03 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 61 | పేజీలు 08 | వెల : 6/-




## కేటీఆర్ వల్లే..

అధికారంలో ఉన్నప్పుడు కొందరు హీరోయిన్ల ఫోన్లనూ ట్యాప్ చేయించి.. బెదిరించారు

కెటిఆర్ డ్రగ్స్ వాడుతూ వారికీ అలవాటు చేశారు : మంత్రి కొండా

మంత్రి కొండా సురేఖ విపరీత వ్యాఖ్యలు ఖండించిన నాగార్జున కుటుంబం, సమంత

కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు

# నాగచైతన్య, సమంత విడాకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సినీ హీరో నాగచైతన్య, సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆరే వంద శాతం కారణమంటూ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రచురించడానికి వీల్లేని స్థాయిలో ఆమె చేసిన మరిన్ని ఆరోపణలు.. తీవ్ర దుమారం రేపాయి. గాంధీభవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన సురేఖ.. పలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌తో పడలేక ఇద్దరు, ముగ్గురు హీరోయిన్లు పెళ్లిళ్లు చేసేసుకున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కొంత మంది హీరోయిన్ల ఫోన్లనూ ట్యాప్ చేయించారని.. వారి మాటలను రికార్డ్ చేసి బెదిరించారని ఆరోపించారు. తాను డ్రగ్స్ వాడడమే కాక వారికి కూడా అలవాటు చేశారని అన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో మంది సినీ యాక్టర్ల జీవితాలతో ఆడుకుని, వారిని డ్రగ్స్ కేసులో ఇరికించిన కేటీఆర్.. తాను మాత్రం తప్పుకొన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను తమ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. అయితే, మంత్రి వ్యాఖ్యలను నాగార్జున, అమల, నాగచైతన్య, సమంత ఖండించారు. అమల తీవ్రమైన పరుష పదజాలంతో సురేఖపై ట్విటర్‌లో విరుచుకుపడ్డారు. మరోవైపు.. మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. తనపై చేసిన నిరాధార ఆరోపణలను తక్షణం వెనక్కి తీసుకోవాలని.. 24 గంటల్లోగా తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే చట్టప్రకారం ముందుకు వెళ్తానని.. పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. రాజకీయాల కోసమే ఆమె



కక్షతో తన పేరును వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.

### మహిళా మంత్రుల పట్ల కెటిఆర్ తీరు అవమానకరం: మంత్రి పొన్నం

మహిళా మంత్రుల పట్ల కెటిఆర్ తీరు అవమానకరంగా ఉందని, ఆయన వ్యవహార శైలిని మార్చుకోవాలని రవాణా శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. కెటిఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని మంత్రి పొన్నం సూచించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బావకు ఉన్న సోయి బామ్మర్ధికి లేదన్నారు. కొండా సురేఖపై సోషల్ మీడియాలో వచ్చిన వ్యాఖ్యలను కెటిఆర్ ఎందుకు ఖండించలేదన్నారు. హరీష్‌రావుకు ఉన్న సామాజిక స్పృహ కెటిఆర్‌కు లేదన్నారు.



## గాంధీజీ జీవితం స్ఫూర్తిదాయకం

- ఆయన ఉద్యమ కార్యాచరణ ఆదర్శనీయం
- శ్రద్ధాంజలి ఘటించిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లో గల గాంధీ విగ్రహానికి, బాపు సమాధి వద్ద బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మేయర్ జి.విజయలక్ష్మి, మాజీ ఎంపీ హనుమంతరావు, ఇతర ప్రజాప్రతినిధులు గాంధీకి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, అహింసా వాదిగా యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన ఆయన వ్యక్తిత్వం, ఉద్యమ కార్యాచరణ మనందరికి స్ఫూర్తిదాయకమని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంతకుముందు గాంధీ మ్యూజియంలో సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డాక్టర్ జితేందర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఉన్నతాధికారులు, జీహెచ్‌ఎంసీ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. బాపు ఘాట్ వద్ద గాంధీకి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నివాళులర్పించారు.

## ఇళ్లను కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికి లేదు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ ప్రాజెక్ట్ బాధితుల ఇళ్లను కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికి లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం అంబర్ పేట నియోజకవర్గంలోని గోల్నాక తులసి రామ్ నగర్ (లంక) బస్తి, అంబేద్కర్ నగర్ తదితర మూసీ పరివాహక ప్రాంతంలో సొంతింటిని కోల్పోతున్న బాధ్యతలను ఆయన పరామర్శించారు. వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ మిగతా 9లో..

## సర్కారీ, వక్ఫ్ భూములు కబ్జాలు




## కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి..

- సురేఖ వ్యాఖ్యలను ఖండించిన హరీశ్‌రావు
- సురేఖ నోటిని యాసిడ్‌తో శుభ్రం చేయాలి
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



ఖండించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన కొండా సురేఖ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారంటూ దివంగత బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరేట్ థాచర్ గతంలో చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తన పోస్టుతో జతపరిచారు. కాగా, బీఆర్ఎసకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై కొండాసురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని బీఆర్ఎస్ మహిళానేతలు సత్యవతి రాథోడ్, మాలోతు కవిత, తుల ఉమ, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ ఇలాగే మాట్లాడితే సురేఖను కోర్టుకు ఈడుస్తామన్నారు. ఆమె నోటిని యాసిడ్‌తో శుభ్రం చేయాలన్నారు. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
03-10-2024



## బాలానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు..



### ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్‌లో కార్పొరేటర్ రవీంద్రారెడ్డి అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిది గా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజికవర్గ కార్పొరేటర్ లు, మహిళలు హాజరు కావడం జరిగింది

## గాంధీ జయంతి సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ

### మాతృశ్రీ బైక్ పాయింట్ అధినేత - దంటిక అశోక్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్ కు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మాతృశ్రీ బైక్ పాయింట్ అధినేత దంటిక అశోక్ యాదవ్, ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాత్తుపల్లి యాదయ్య, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల నాగరాజు,అందే నరేష్ యాదవ్, చిలువేరు రమేష్, చిలువేరు శివలింగం, బల్గూరి శివ, చిలువేరు సోమయ్య, బల్గూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## గట్టుప్పల్ పోలీస్ వారి హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్

నల్గొండ జిల్లా గట్టుప్పల్ పట్టణంలో గాని గ్రామాల్లో గాని దసరా పండుగ సందర్భంగా కొంతమంది వ్యక్తులు లాటరీ పేరుతో ప్రజలను మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో రూ.100, రూ.200, రూ.99, రూ.51లు కొట్టు మేక పట్టు గిఫ్ట్‌ను పట్టు అని మభ్యపెట్టి అక్రమ దందా చేస్తున్నారు. ఇట్టి లాటరీ సిస్టం తెలంగాణ గవర్నమెంట్ చేత నిషేధించబడింది. ఈ లాటరీ స్కీములను ఎవరైనా నిర్వహించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోబడును గట్టుప్పల్ ఎస్సై గుత్తా వెంకటరెడ్డి తెలిపారు.

## స్వరాజ్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు .. కలలు కన్న స్వరాజ్యం సాధించలేకపోయాం

### మధ్యపాన నిషేధన్ని ప్రభుత్వాలు అమలుచేసి బాపూజీకి బహుమతిగా ఇవ్వాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా విగ్రహానికి బిజెపి శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సత్యం, అహింస వాదంతో భారతదేశనికి స్వాతంత్రం తెచ్చిన మన జాతిపిత మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని, ఆయన జీవన విధానం యావత్ భారత్ కి మార్గదర్శనం అన్నారు. స్వరాజ్యం సిద్దించి ఏడు వసంతాలు పూర్తి అవుతున్న ఆ మహనీయుడు కలలు కన్న స్వరాజ్యం మనం సాధించలేకపోయాం అనేది వాస్తవం అన్నారు. మహాత్మా జీవిత చరిత్ర, ఆయన బోధించిన సూక్తులు మరిచి నేటి సమాజం నరరూప రాక్షసులుగా మారిన వైనం మనం చూస్తున్నాం అన్నారు. యువత మారక ద్రవ్యల మత్తులో చిందులేస్తుందని ఆనాడు గాంధీ అర్ధరాత్రి ఆడబిడ్డ ఒంటరిగా నిర్భయంగా తిరిగినప్పుడు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అన్నారని, కానీ నాడు పట్టపగలు ఆడబిడ్డలకు రక్షనే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. చిన్న పిల్లల దగ్గరినుంచి పండు ముసలమ్మా వరకు నేటి సమాజంలో అఘాత్యాలు జరుగుతున్నాయన్నారు. చిన్న చిన్న తగాదాలతో అన్న తమ్ములు, చెడు వ్యాసనాలకు బానిసలై తల్లితండ్రులను కొడుకులు, పిల్లలను తల్లితండ్రులు చంపుకునే దౌర్భాగ్యమైన స్థితిలో నేటి సమాజం చేరుకోవడం నిజంగా యావత్ సమాజం తలదించుకునే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు ఏవైనా కఠిన నిర్ణయాలు తీసుకోని విటన్నిటికీ కారణం అవుతున్న మధ్యపాన నిషేధం విధించాలని ప్రభుత్వలను డిమాండ్ చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విపరీతంగా గల్లీకో మద్యం దుకాణం వెలిసాయన్నారు. పల్లెల్లో మళ్ళీ గుడుంబా గుప్పుమంటుందన్నారు. పూటకో మర్డర్, పూటకో మానభంఘం జరుగుతుందని, ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మూడు మర్డర్లు, ఆరు మానభంఘాలు అన్నట్లు ఉందని, మారకద్రవ్యలు విచ్చలవిడిగా సరఫరా జరుగుతున్నాయని మండిపడ్డారు. నేటి సమాజం అయినా ప్రభుత్వాలు అయినా ఆ మహాత్ముడు కలలు కన్న స్వరాజ్య స్థాపనకై వారి ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహాత్మ గాంధీ కలలు కన్న నిజమైన స్వరాజ్య స్థాపనకు అందరు ప్రభుత్వాలు, అధికారులు, యువత, అందరం కలిసిగట్టుగ సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాకలో ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామం లో మహాత్మగాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఈరోజు పుట్టపాక గ్రామంలో గాంధీ పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ మహనీయులకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం సత్య నారాయణ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నోముల మాధవ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జెల్లా మార్కండేయ గ్రామ కాంగ్రెస్ నాయకులు గజం నరసింహ, కానుగుల యాదయ్య,గంజి వెంకటేశం, గజం మధుసూదన్, పెంబల్ల కృష్ణ, కేమ చిరంజీవి,డాక్టర్ గంజి వెంకటేశ్వర్లు, పగిడిమర్రి భావనాఋషి, కొత్త విజయ్, పున్న చంద్రశేఖర్, కర్నాటి కిరణ్, బాతరాజు లక్ష్మణ్ చిట్టిపోలు రమేష్ బాతరాజు లింగయ్య, గజం ప్రభు, గూడ పవన్,రావిరాల సత్యనారాయణ,బయ్య శేఖర్, పానుగంటి గోపి,కానుగుల వెంకటేష్, గోపరాజు కిరణ్, కానుగుల రాజు, జోకు నరసింహ, పానుగంటి క్రాంతి, కందుల లక్ష్మణ్, కొత్త లింగస్వామి, కర్నాటి శేఖర్, సామల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





తుంగతుర్తి మండల కేంద్రం భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా పద్ధతి లో నడిపి స్వాతంత్ర్య ఫలాలు దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ.. వారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయడం అందరి సామాజిక భాద్యత అని పలువురు నాయకులు అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా చైర్మన్ తాటికొండ సీతయ్య,ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, సంఘం నాయకులు, మాశెట్టి వెంకన్న. కమటాల సత్యనారాయణ, పోలవరపు సంతోష్, తల్లాడ బిక్షం,తల్లాడ కేదారే, తల్లాడ శ్రీను, బండారు నాగన్న, బండారు వినయ్, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ పట్టణ, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ముత్యాల వెంకన్న అనుకు, వీరబోయిన రాములు, అజయ్ కుమార్, ముత్యాలవెంకన్న, బత్తుల జలంధర్, మాచర్ల అనిల్, బొంకురి నాగయ్య, మల్లెపాక సుమన్, పులుసు ఉప్పలయ్య.. కొల్లూరి మహేందర్.. గడ్డం సూరయ్య.. భాస్కర్. లింగయ్య. ఉప్పలయ్య. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన బాటలో పయనించాలి

### మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సత్యం, అహింసా మార్గాలను గాంధీజీ సూచిస్తూ, వాటి బాటలోనే పయనించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, గాంధీజీ చూపిన మార్గాలలో ప్రతి ఒక్కరూ పయనించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు జహీర్, ఈ వసంత్, ఎన్ రాజ్ కుమార్, ఇన్చార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్,



సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ చిప్పకుర్తి రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పైడిమల్ల నర్సింగ్, మహంత్ అర్జున్, పాషా, బత్తుల సరిత, అడేపు వేణు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## గాంధీజీ అడుగుజాడల్లో పయనించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని, ఆయన అడుగుజాడల్లో అందరూ పయనించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షుడు ఎండి నయీం తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో మహాత్మా గాంధీ 155 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదేవిధంగా ఊరు మందమర్రి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాలలో ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి, పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నయీం మాట్లాడుతూ, అహింస వాదంతోనే ఏదైనా సాధించవచ్చునని నిరూపించి, బ్రిటిష్ చెర నుండి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, ప్రజల్లో మహాత్మాగా పేరుగాంచిన, జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రేవెల్లి శ్రీకాంత్, నాయకులు శనిగారపు సాగర్, శేఖర్, ప్రణయ్, భాస్కర్, సుధాకర్, చింటూ లు పాల్గొన్నారు.



## అధికారులు పరిశీలన, విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలి

### మా కుటుంబాన్ని కాపాడాలి.. పైల్ల సర్వేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆవేదన



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో పైళ్ల సర్వేశ్వర్ రెడ్డి ఆయన భార్య పైల్ల మంగమ్మ మీడియా ద్వారా పై అధికారులకు వారి ఆవేదన వ్యక్తపరిచినారు. మా సొంత జాగాలో ఇల్లు 10 సంవత్సరాల క్రితం కట్టుకున్నాము. పాముల బెడద ఉండటం వలన ఈమధ్యనే ప్రహరీ గోడ ఏర్పాటు చేసుకున్నాము. ఈ విషయం గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా తెలియజేసినాము. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాము. మేము కట్టుకున్న ప్రహరీ గోడ కొందరు వ్యక్తులు రాజకీయం చేసి మేము ఇంట్లో లేని సమయం చూసి గ్రామపంచాయతీ సిబ్బందితో. ఇంట్లో ఎవరూ లేనప్పుడు జెసిబి తీసుకొచ్చి ప్రహరీ గోడను మరియు లెట్రిన్ బాత్రూమ్ కూడా పూర్తిగా ధ్వంసం చేసినారు. దాదాపు ఐదు లక్షల రూపాయల వరకునాకు నష్టం జరిగింది. దీనిపైన ఎమ్మార్వోకు ఎస్సైకి కూడా కంప్లైంట్ ఇచ్చినాము . వారు కాలయాపన చేస్తున్నారు. మాకు ప్రాణభయం ఉన్నది. దయచేసి పై అధికారులు ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి పరిశీలించి మాకు న్యాయం చేయాలని మా ప్రాణాన్ని మా కుటుంబ సభ్యులను కాపాడాలని మీడియా ద్వారా అధికారులకు కుటుంబ సభ్యులు తెలియజేసినారు.

## నాగిలిగొండలో బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలు ఏరోజు కారోజే ప్రత్యేకం అన్నట్టు సాగిపో తుంటాయి. ఒక్కోరోజు బతుకమ్మను ఒక్కోపేరు పెట్టి పిలుస్తారు. వివిధ వాయనాలు, ప్రసాదాలు సమర్పిస్తారు .ఈ రోజు బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మగా పిలుస్తారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
03-10-2024



# ఆర్యవైశ్య సంఘంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన...

## రక్తదానం మహాభాగ్యం

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆర్యవైశ్య సంఘంలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని యూత్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘంలోని గాంధీ విగ్రహానికి సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై సంఘంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. రక్తదానం చేయడం మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఏడాదిలో కనీసం రెండు సార్లు అయినా రక్తదానం చేయడం మంచిది అన్నారు. సేకరించిన రక్తం తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో సేవా గుణం పెంపొందుతుందని యూత్ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్తా, మహిళా అధ్యక్షురాలు జయశ్రీ ,యూత్ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా,




ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రమాకాంత్ తో పాటుగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా, అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గుప్తా, పూర్ణచందర్ గుప్తా ఇతర సభ్యులతో పాటుగా అవోపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ఐ వి ఎఫ్ జగద్గిరిగుట్ట అధ్యక్షుడు నాగరాజు ,సంఘం సభ్యులు , జగద్గిరిగుట్ట సీనియర్ నాయకులు ఇతర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్త దాతలకు ధన్యవాదాలు :

## సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడు

## పబ్బా నరేష్ కుమార్ గుప్తా

జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం తలసీనియా సిక్లిసెల్ సొసైటీ సహకారంతో యూత్ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బ నరేష్ కుమార్ గుప్తా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సేకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధి గ్రస్తులకు వినియోగిస్తారని ఆయన తెలిపారు. సంఘంలో తలపెట్టే కార్యక్రమాలకు సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న సంఘం పెద్దలకు, శిబిరానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, స్థానిక నేతలకు, సంగం యూత్ విభాగానికి , మహిళా విభాగానికి ఇతర నేతలకు నరేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పులిగిల్ల గ్రామంలో గాంధీ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కీర్తిశేషులు విశ్వనాథ్ గుప్త జ్ఞాపకార్థం వారి కుమారులు కృష్ణమూర్తి గుప్తా .మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు స్పెషల్ ఆఫీసర్. సెక్రెటరీ మరియు యువకులు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి స్వీట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు.

# వాంగ్‌చుక్ మళ్లీ అరెస్టు

న్యూఢిల్లీ: వాతావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌తోపాటు మరో 150 మంది ఆయన అనుచరులను మంగళవారం రాత్రి విడుదల చేసిన పోలీసులు కొద్ది గంటల్లోనే మరోసారి అరెస్టు చేశారు. తమ అరెస్టును నిరసిస్తూ వాంగ్‌చుక్, ఆయన అనుచరులు ఆయా పోలీసు స్టేషన్లలో తమ ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు. వాంగ్‌చుక్‌ను మంగళవారం రాత్రి విడుదల చేసినప్పటికీ ఆయన, ఆయనతోపాటు అరెస్టయిన లడాఖ్ పాదయాత్రికులు సెంట్రల్ ఢిల్లీలోకి వెళ్లడానికి ప్రయత్నించడంతో వారిని మళ్లీ అదుపులోకి తీసుకోవలసి వచ్చిందని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంగడి బజార్ లో కల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ నేత సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకుల అగ్రగన్యుడు మహాత్మా గాంధీ అని, అందుకే ఆయనను జాతిపిత అని గౌరవిస్తారని తెలిపారు. గాంధీజీ అహింసో పరమో ధర్మః అని, ప్రతి ప్రాణి పట్ల ప్రేమ,దయ, కరుణ చూపాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, బూడిద శంకర్, ఎండి సుకూర్, ఎండి ఆఫీస్, రాచర్ల రవి, జమాల్పురి నర్సోజి, మహంతి అర్జున్, శ్రీనివాసరావు, రాచర్ల గణేష్, మెండ భాస్కర్, రంజిత్, రత్నం రవి, సురేందర్, రావుల శ్రీనివాస్, ఇసాక్, చంద్రశేఖర్, జావిద్ ఖాన్, రాయబారపు కిరణ్, నిజాం, మహేష్, రాజేష్, శ్రీనివాస్, వెంకటాద్రి లు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:





మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మండల తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు డిఆర్డిఏ పిడి కిషన్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్ లు హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, ఉపాధి హామీ పథకం పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన పనుల ప్రారంభానికి పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి వీరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కరబారి మధు,ఐకెపి సిఐలు,గ్రామ పెద్దలు, చాంద్ పాషా,రేగుంట రాజయ్య, చిల్ల పోషం, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీ లు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు పంచాయతీ కార్యదర్శి హరీష్, ఎంపివో అత్తర్,టిఏ రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య లు హాజరై, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లేబర్ 2025-2026 బడ్జెట్ ప్రణాళిక సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కారోబార్ భానుచందర్, అంగన్వాడి టీచర్,గ్రామ ఉపాధి హామీ కూలీలు తిరుపతి, గుర్రం మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలు..

## నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి

## యువత మహాత్మా గాంధీ ఆశయాలు కొనసాగించాలి...

## యువత డ్రగ్స్, చెడు అలవాట్లకు బానిస కావద్దు.. శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1 వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఇంచార్జి బండి రమేష్ శేరి సతీష్ రెడ్డి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పాల్గొని మహాత్మ గాంధీ కి పూలమాలవేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువత డ్రగ్స్ కు చెడు అలవాట్లకు బానిస కావద్దని చెప్పారు యువత స్వాతంత్రం తేకపోయినా తల్లిదండ్రులకు తలదించేలాగా చేయకండి జై మహాత్మా గాంధీ అని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్,గంధం రాజు, అరవింద్ రెడ్డి, అక్బర్ మగ్గం బాయ్, పొన్నం రజిత, మారుతి, రేష్మ, సంధ్య, మనీ, స్వరూప గౌడ్, విజయలక్ష్మి శ్రీధర్ చారి, పొడుగు అప్పారావు, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, శ్రీకాంత్



గుప్తా,సోను శంకర్, సతీష్, మహిళా నాయకురాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం నాడు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను చిన్న పిల్లలు సైతం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తంగేడు పూలతో పాటు తిరో క్క పూలతో అలంకరించిన బతుకమ్మను బుధవారం నాడు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు, బీసీ కాలనీ, పద్మశాలి కాలనీ, క్రాస్ రోడ్, తిరుమల హిల్స్, తొండ, మాలిపురం తదితర గ్రామాల్లో చెరువుల వద్ద మహిళలు బతుకమ్మ పాటలతో ఆనందోత్సవాల మధ్య నృత్యం చేసుకుంటూ అనంతరం స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. బుధవారం నాటితో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజులపాటు మహిళలు ఘనంగా నిర్వహిస్తారు.



# కుల వివక్షను నిర్మూలించడమే కేవీపీఎస్ లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

సమాజంలో పేరుకుపోయిన కుల వివక్షతను సమూలంగా నిర్మూలించడమే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవిపిఎస్)లక్ష్యమని సంఘం జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ తెలిపారు. సంఘం 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ కెవిపిఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటురానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా, చారిత్రక అవసరంగా కేవిపీఎస్ ఏర్పడిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కుల వివక్ష, అంటూరానితనంపై వందలాది గ్రామాల్లో, వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు, అధ్యయనం నిర్వహించి, సుమారు 125 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందని, వందల సంఘాలను ఐక్య చేసిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటం నిర్వహించి, జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘనత చరిత్ర కేవీపిఎస్ కు కలదని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఏర్పాటుకు కెవిపిఎస్ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. జిల్లాలో సైతం దళితులపై జరిగిన దాడులకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి, బాధితుల పక్షాన కేవీపీఎస్ నిలిచిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల విలయతాండవ మాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టాల్సిన పాలన ప్రభుత్వాలు, పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై కొనసాగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, కెవిపిఎస్ నాయకులు,




కాలనీవాసులు రాజు, అఖిల్, రవి, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

నాగారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు జరిపారు,సీఐ రాగువిరరెడ్డి స్ఐ ఐలయ్య చిత్రపటానికి పూల మాలలు వేసినా అనంతరం మాట్లాడుతూ స్వరాజ్యం సాధించిన బాపూజీ.. కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యమని, సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు.భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా పద్ధతి లో నడిపి స్వాతంత్ర్య ఫలాలు ఈ దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఎస్ఐ వెంకటరమణ, సిబ్బంది ఎల్లయ్య గౌడ్



నారాయణరెడ్డి శేఖర్ రవీందర్ త దితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
03-10-2024


## గాంధీకి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ విజయరాజు ,గ్రామ కార్యదర్శి చిరంజీవి, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య ,అంబటి వెంకటేశ్వరరావు ,వంకాయలపాటి సత్యనారాయణ, సిలివేరు సైదులు, కొండ గోపి అంబటి వెంకటి, మద్దినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య,కంభం నాగేశ్వరరావు , కాసాని నరసింహారావు , ఏఎన్ఎం నర్సమ్మ ,అంగన్వాడీ కార్యకర్తలు ,ఉపాధి హామీ సిబ్బంది ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



గాంధీ జయంతి సందర్భంగా చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ముందుగా మహాత్మానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలు స్వాతంత్రం తీసుకురావటం కోసం ఆయన జీవితాన్ని ధారపోసి అహింసా శాంతియుత మార్గంలో దేశానికి ఆదర్శంగా నిలిచారని ఆ మహాత్ముని ఆశయాలు నెరవేర్చటమే మనందరి కర్తవ్యం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు, కోశాధికారి కొండా దుర్గా శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పెనుగొండ రామారావు, మండల మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, జిల్లా మండల నాయకులు గుర్రం శ్రీనివాసరావు, వేములపల్లి సూర్యనారాయణ, బాదం శ్రీనివాసరావు, చల్లా నవీన్ మిట్టపల్లి జగన్, నరసింహారావు ,గుండా శీను, తల్లాడ మురళి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగులవంచలో గ్రామసభ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో స్పెషలాఫీసర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించినారు .స్మశాన వాటిక వద్ద అపరిశుభ్రంగా ఉ ంటున్న విషయాన్ని గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తీసుకుని వచ్చినారు .అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల గురించి కూడా చర్చించడం జరిగింది. మిషన్ భగీరథ నీరు సక్రమంగా వచ్చేటట్టు కృషి చేయాలని గ్రామస్తులు కోరినారు .ఎన్ఎస్పి క్వార్టర్స్ లో శిథిలావస్థలో ఉన్న విఆర్ఓ కార్యాలయం గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో స్పెషలాఫీసర్, గ్రామ కార్యదర్శి చిరంజీవి, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య ,అంబటి వెంకటేశ్వరరావు,వంకాయలపాటి సత్యనారాయణ, సిలివేరు సైదులు, కొండ గోపి అంబటి వెంకటి, మద్దినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య,కంభం నాగేశ్వరరావు , కాసాని నరసింహారావు , ఏఎన్ఎం నర్సమ్మ ,అంగన్వాడీ కార్యకర్తలు ,ఉపాధి హామీ సిబ్బంది ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండరామారంలో ఘనంగా మహాత్ముడి జయంతి వేడుకలు

### ఆర్యవైశ్య సంఘ పొలిటికల్ చైర్మన్,ఎక్స్ ఎంపీపీ తాటికొండ సీతయ్య

టైమ్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)



భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా పద్ధతిలో నడిపి స్వాతంత్ర్య ఫలాలు ఈ దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. వారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేయడం అందరి సామాజిక భాద్యత. అని ఈ కార్యక్రమం లో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడిన జిల్లా ఆర్య వైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్, ఎక్స్ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు మాశెట్టి వెంకన్న. కమటా లసత్య నారాయణ. గ్రామ పెద్దలు పులుసు ఉప్పలయ్య.. కొల్లూరి మహేందర్.. గడ్డం సూరయ్య.. భాస్కర్. లింగయ్య. ఉప్పలయ్య. వెంకన్న.. తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపర్తిలో ఉపాధి హామీ పనులపై సమీక్ష

టైమ్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామ పంచాయతీ ఆవరణంలో బుధవారం 2025 -26 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శి సింగం శ్రీధర్ మాట్లాడుతూ... ఈ సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులను గ్రామంలో ఏ పనులకు వినియోగించాలో వివరించ డం జరిగింది. ప్రతి ఒక్కరు జాబ్ కార్డు కలిగిన ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అహింసా పద్ధతి లో నడిపి స్వాతంత్ర్య ఫలాలు దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీఅనివారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయడం అందరి సామాజిక భాద్యత అని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమయ్య, ఏఎన్ఎం స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ, సీనియర్ మేటు బండి కిరణ్ ,మాజీ వార్డ్ నెంబర్ కోతి యాకయ్య, తాళ్లపల్లి యాకయ్య, బండ్ల సాలయ్య, గ్రామ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వివో ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతినే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ

### వాడవాడలా ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

ప్రకృతిలో లభించే తీరొక్క పూలను వరుసలుగా పేర్చి,ప్రకృతినే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ.ప్రపంచంలో మరెక్కడాలేని రీతిలో తెలంగాణకే ప్రత్యేకమైన రంగురంగుల పూల పండుగ బతుకమ్మ.బతుకమ్మ అంటే బతుకు దెరువును మెరుగు పరిచే అమ్మ అని అర్థం. ప్రకృతి నుంచి సేకరించిన పూలను తిరిగి ప్రకృతికే సమర్పించడం బతుకమ్మ పండుగ విశిష్టత.విభిన్నమైన పూలతో బతుకమ్మను చేసి, పూజించి, తెలంగాణ ఆడపడుచులు ఆనందోత్సాహాలతో,సంప్రదాయంగా, వేడుకగా జరుపుకునే పూలపండుగ బతుకమ్మ.తొమ్మిది రోజుల పాటు జాతరలా సాగే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల బతుకు తెరువును ఆవిష్కరిస్తుంది.ఆట పాటలతో సేద తీరుస్తూ, జీవన సంబరాన్ని ఆవిష్కరిస్తుంది.రాష్ట్రంలోని ఆడపడుచులు బతుకమ్మ పండుగను మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు పెట్టి, తొమ్మిది రోజులు వివిధ పేర్లతో, నైవేద్యాలతో బతుకమ్మకు కొలుస్తారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహాలయ అమావాస్య పురస్కరించుకొని వాడవాడలా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

### ఎక్కువగా ప్రజలలో ప్రాచుర్యంలో ఉన్న కథానుసారం...

పూర్వం భట్టునరసింహ అనే రాజు కవిచోళ దేశాన్ని పాలించేవాడు.ఆయన చాలా ధర్మాత్ముడు,అతని భార్య సత్యవతి. ఒక యుద్ధంలో రాజు తన బంధుమిత్రులను కోల్పోయి, తన భార్య సత్యవతితో అడవులకు వెళ్లిపోయాడు. అనంతరం ఆయన మహాలక్ష్మీదేవి గురించి ఘోర తపస్సు చేయగా,మహాలక్ష్మీదేవి కరుణించి,సాక్షాత్కరించి ,ఏదైనా వరం కోరుకోమనగా,సంతానం లేక బాధపడుతున్న తమకు నీవే మా కుమార్తె గా జన్మించాలని వేడుకున్నాడు.కొంత కాలానికి సత్యవతి గర్భాన శ్రీమహాలక్ష్మీదేవి జన్మించిందని,ఆ బాలికను చూచి మునులు, ఋషులు ఎంతో సంతోషించి, ఆయురారోగ్యాలతో బాగా బతుకమ్మ అని దీవించారని చెప్పుకుంటారు. ఆనాటి నుండి ఆమెను బతుకమ్మ అని పిలవసాగారని, బతుకమ్మ జన్మించిన కొంత కాలానికే రాజు తిరిగి తన రాజ్యాన్ని సంపాదించి, రాజ్యమేలాడని,ఆ రాజ్య ప్రజలు సుఖ శాంతులతో ఎంతో ఆనందంగా జీవించసాగారని, బతుకమ్మ పెరిగి పెద్దదై, యుక్త వయస్సు వచ్చాకా శ్రీమహావిష్ణువే చక్రాంకుడు అనే రాజుగా వచ్చి,ఆమెను వివాహమాడాడని, ఆ దంపతులు ఎంతో కాలం సిరి సంపదలతో రాజ్య పరిపాలన చేశారని తెలంగాణ ప్రజలు కథగా చెప్పుకుంటుంటారు. తెలంగాణ ప్రజలు దసరా పండుగ సమయంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తారు.బతుకమ్మనే ఇక్కడి ప్రజలు బొడ్డమ్మగా, గౌరమ్మగా భావించి,పూజలు చేస్తారు.ఒక పళ్ళెంలో రంగు రంగు పూలతో గుండ్రంగా ఎత్తుగా బతుకమ్మను పేర్చి,పసుపు ముద్ద చేసి, ఆ ముద్దను గౌరమ్మగా భావించి,బతుకమ్మ పై పెట్టి,దేవుని ముందు ఉంచి, పూజలు చేసి,నైవేద్యాలు సమర్పించి, ఇరుగు పొరుగు స్త్రీలతో కలిసి వారు చేసిన బతుకమ్మలను ఒక్క చోటికి చేర్చి, అందరూ కలిసి లయబద్ధమైన అడుగులు వేస్తూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టూ లయ బద్దంగా పాడుతూ బతుకమ్మను ఆడతూ, అమ్మ వారిని కొలుస్తారు. తెలంగాణ సాంస్కృతిక జీవనా వైవిధ్యం ఇతర ప్రాంతాలకు భిన్నం. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైన పండుగ బతుకమ్మ పండుగ. వర్షాకాలం ముగిసి, జల వనరులు సమృద్ధిగా నిండి,పూలు బాగా వికసించే కాలంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తంగేడు, గునుగు, కట్ల,గుమ్మడి, గన్నేరు, రుద్రాక్ష, బంతి, చేమంతి, బీర, కాకర వంటి పూలతో బతుకమ్మను అందంగా ముస్తాబు చేస్తారు.బతుకమ్మ పండుగ అన్ని రోజులు రాష్ట్రంలోని పల్లెలు,పట్నాలు పూలవనాలౌతాయి.బతుకమ్మ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, పాట కూడా,పాట లేని పండుగను ఊహించలేం,బతుకమ్మ పాటలన్నీ తెలంగాణ బిడ్డల కష్టసుఖాలు కలబోతగా పేర్కొనవచ్చును.చరిత్ర, సంస్కృతుల మేలు కలయికగానూ బతుకమ్మ పండుగను పేర్కొంటారు. బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక సంబురం, చిన్ననాటి స్నేహితులంతా కలుస్తారన్న నమ్మకంతో ఆడపిల్లలు తప్పకుండా తమ పుట్టింటికి వెళ్లడానికి ఆసక్తి చూపుతారు.


### తొమ్మిది రోజులు వివిధ పేర్లతో బతుకమ్మ...

తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగలో ఎనిమిది రోజులు బతుకమ్మకు వివిధ పేర్లతో, వివిధ రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.మహాలయ అమావాస్య మొదటిరోజు బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ గా కొలచి,బతుకమ్మకు నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మ గా కొలచి, సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.మూడవ రోజు బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మ గా కొలచి, ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి నివేదిస్తారు. నాలుగో రోజు బతుకమ్మను నానే బియ్యం బతుకమ్మ గా కొలచి, నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఐదో రోజు బతుకమ్మను అట్ల బతుకమ్మ గా కొలుస్తు, అట్లు లేదా దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు.ఆరవ రోజు అలిగిన బతుకమ్మ అని బతుకమ్మ సంబరాలు నిర్వహించరు. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ గా కొలిచి, బియ్యం పిండిని బాగా వేయించి, వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదో రోజు బతుకమ్మ వెన్నముద్దల బతుకమ్మగా కొలచి, నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. తొమ్మిదో రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మగా కొలచి, పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం, బియ్యం, నువ్వులు,పల్లిలు, మక్కలు తదితర వాటితో సద్దులు తయారు చేసి ఐదురకాల నైవేద్యాలు అమ్మవారికి నివేదిస్తారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మపై ఉంచిన పసుపుతో తయారు చేసిన గౌరమ్మను మహిళలు తమ పుస్తెలకు అద్దుకుంటూ,ఇతర ముత్తైదువులతో పంచుకొని, తమ భర్తలకు ఆపదలు తొలగి, తమ మాంగళ్యం చల్లగా చూడలని అమ్మవారిని కోరుకుంటారు.అదేవిధంగా కొంతమంది రొట్టె,రవ్వ,బెల్లం లేదా చక్కెర తో కలిపి తయారు చేసిన మలీదను అందరికీ పంచితే శుభం జరుగుతుందని మలీదలు అందరికీ పంపిణీ చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మతో బుధవారం తెలంగాణ అంతటా బతుకమ్మ పండుగ మొదలైంది. ప్రకృతితో మమేకమై ఆట పాటలతో, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. పండుగ నాటికే ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించడం అనే ఉద్దేశ్యంతో బతుకమ్మలను నీటిలో విడిచి పెడతారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిస్తూ రాష్ట్రంతో పాటు దేశ విదేశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.

## సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి

### తాండూర్ సిఐ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



నేర ప్రవృత్తి కలిగిన వారు సమాజంలో సత్ప్రవర్తనతో మెలుగుతూ, నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తాండూర్ సిఐ కుమారస్వామి సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ల సూచనల మేరకు బుధవారం జిల్లాలోని తాండూర్ సిఐ కార్యాలయంలో ఆయన తాండూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో ఉన్నవారిపై రౌడీ షీట్ తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రౌడీ షీటర్లు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని హితవు పలికారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో సత్ప్రవర్తన కలిగి, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తులు తొందరపాటులో నేరాలకు పాల్పడటం మూలంగా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మంచిగా మారాలని, లేని పక్షంలో రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని తెలిపారు. డాక్టర్ పిల్లలు డాక్టర్లుగా, పోలీస్ అధికారుల పిల్లలు పోలీస్ అధికారులుగా అవుతున్నారని, రౌడీ షీటర్ల పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా మారుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రౌడి షీటర్లు తమ నేరప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. రౌడీ షీట్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, అదే సందర్భంలో వారు చేసే మంచి పనులు సైతం షీట్ లో నమోదు చేసి, వారు మారేందుకు అవకాశం ఇస్తామని, పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగిస్తామన్నారు. రౌడీ షీటర్లు గతాన్ని మరిచిపోయి మారిన మనస్సుతో జీవితంలో ముందడుగు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకా జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు దివంగత గడ్డం వెంకటస్వామి (కాకా)జయంతి అక్టోబర్ 5న పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ కోరారు. బుధవారం ఈ మేరకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లకు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లకు వినతి పత్రాన్ని ఇమెయిల్ చేశారు. ఈసందర్భంగా రంజిత్ మాట్లాడుతూ, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, శ్రేయోభిలాషులతో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు రక్తం అందజేయాలని కోరారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు, అత్యవసర శస్త్ర చికిత్సలకు, రక్తహీనత కలవారికి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రక్తం అవసరం ఉన్నా ప్రతి రోగికి ఉచితంగా రక్తం అందించడం జరుగుతుందని వివరించారు. కాకా జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల తోపాటు ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగుల కొరకు రక్తదాన శిబిరాలు నిర్వహించి వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడాలని కోరారు.

## వెంపటిలో గాంధీ జయంతి వేడుకలు

### గ్రామ సభలో ఉపాధి హామీ పనుల సమీక్షలో ఎంపీడీవో శేషు కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్న ఎంపీడీవో శేష్ కుమార్ తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామపంచాయతీలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా జరుపుకుంటూ గ్రామ సభను ప్రారంభించారు ఎంపీడీవో శేషు కుమార్,పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులను చేస్తున్నవారు గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులలో మీ యొక్క కార్డులను అందరూ ఉపయోగిస్తూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. భారత స్వాతంత్ర ఉద్యమాన్ని అహింస పద్ధతిలో నడిపి స్వాతంత్రం పలాలు దేశ ప్రజలకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని చాటి చెప్పారు భవిష్యత్తు తరాలకు తెలియజేయడం జరిగింది సామాజిక బాధ్యత అని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాజీ ఉప సర్పంచ్ వెంకన్న సొసైటీ డైరెక్టర్ యాకయ్య పి, సాయిలు,సోమయ్య,పలువురు ఆశా వర్కర్లు వి బి కే లు ఉమా,వీరమ్మ, గ్రామ పెద్దలు,ఇండ్ల సాంబయ్య,కే సుధాకర్ టి శ్రీధర్,గట్టు సోమయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
03-10-2024


# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఇంచార్జి బండి రమేష్,**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రపంచానికి శాంతి అహింస సందేశాన్ని అందించిన గాంధీజీ జీవితం మొత్తం మానవాళికి అనుసరణీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ లోని గాంధీజీ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భరతమాత సంకెళ్లను తెంచడంలో గాంధీజీ పాత్ర ఎన్నదగినదన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి ఇన్చార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, వ్యవసాయ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ,వైస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏబీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, మహిళా డివిజన్ అధ్యక్షురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మహాత్మ గాంధీ సేవలు మరువలేనివి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని నిజామాబాద్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి గాంధీచౌక్లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గుర్తించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని, స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మానాల మోహన్ రెడ్డి అన్నారు. మహత్మ గాంధీ గారు చూపిన మార్గం శాంతి అహింస అనేవి ప్రజలను ఎన్నటికీ తప్పుదోవ పట్టించకుండా చూసే గొప్ప మార్గ నిర్దేశాలని ఆయన అన్నారు. కానీ ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీని తక్కువ చేసే విధంగా కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాత్మా గాంధీని తక్కువ చేసి గాంధీని చంపిన గాడ్సేను గొప్ప వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని, దానిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన వ్యక్తి మాహత్మ గాంధీ అని, గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చిన వ్యక్తి అని, ఆయన మార్గంలోనే రాజీవ్ గాంధీ కూడా గ్రామాలకు స్వేచ్ఛను ఇచ్చి గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించిన వ్యక్తి అని అన్నారు. కావున వారి ఆలోచనలను ఆశయాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు చేశారని దేశం ఆర్థికంగా బలపడుతూ ముందుకు వెళ్లడానికి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని వారిద్దరి సేవలు ఎన్నటికీ మరువలేనివని, మరొకసారి మహాత్మా గాంధీకి, లాల్ బహుదూర్ శాస్త్రి కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మాజీ పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా సేవల అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, మాజి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, కోనేరు విజయలక్ష్మి, కోర్వ రాజేందర్, కైసర్, నరేంద్ర సింగ్, ప్రమోద్ లవంగ పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా జడ్జి సునీత కుంచాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గాంధీ జయంతి పురస్కరించుకొని నిజామాబాదు జిల్లా జడ్జి సునీత కుంచాల రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తలసేమియా వార్డ్ ని సందర్శించి పిల్లలకు పండ్లు అందచేసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా రెడ్ క్రాస్ గణనీయమైన సేవలను అందిస్తూ రాష్ట్ర స్థాయిలోనే బంగారు పతకాలు అందుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలన్నారు. రెడ్ క్రాస్ సేవలు జిల్లాలో విశృతంగా జరుగుతున్నాయని అభినందించారు. రక్త నిధి సేవలు సైతం ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయన్నారు. సంస్థ అందరికీ అందుబాటులో ఉండి విశిష్టమైన విలక్షణమైన సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం రక్త దాతల సమన్వయ కర్త నరాల సుధాకర్ చేపడుతున్న సేవలకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, డాక్టర్ నీలి రాంచందర్, నిజామాబాదు డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, మోపాల్ మండల చైర్మన్ వెంకటేశ్వరులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, నాగేందర్, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మహాత్మ గాంధీనీ ఆదర్శంగా తీసుకోవాలి

**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎల్లమ్మ బండ రోడ్డు సీనియర్ సిటిజన్స్ కార్యాలయం పటేల్ కుంట పార్క్ నందు మహాత్మ గాంధీ జన్మదిన సందర్భంగా స్థానిక నాయకులు, సీనియర్ సిటిజన్స్ తో కలిసి మహాత్మ గాంధీ కి నివాళులర్పించిన గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా అహింస అనే ఆయుధాన్ని ప్రయోగించి ప్రజలందరినీ స్వతంత్ర భారత దేశం వైపు నడిపించారు మహాత్మ గాంధీ నీ ఆదర్శంగా తీసుకొని ముందుకు నడుస్తూ దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, ఎర్రబెల్లి సతీష్ రావు, జగదీష్ గౌడ్, వేముల ఆంజనేయులు, మధు, పర్వతాల సతీష్ కుమార్, రవీందర్ రావు, మల్లయ్య, కొండలరావు,ప్రవీణ్, విద్యాసాగర్ ,కిరణ్, రవి,రమణారెడ్డి, రాములు గౌడ్, సాయి గౌడ్, బాబు,కటకే రవి, రాజశేఖర్, రమేష్, మధు,జనార్ధన్ రావు, ఆర్ నాగేశ్వరరావు, నర్సింహా,శ్రీనివాస్, అనిల్,మల్లేష్ , మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలో ని రావినూతల గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, గాంధీ పదం కన్వీనర్ పి కోటేశ్వరరావు,ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హింస మార్గాన్ని కాకుండా అహింస మార్గం ద్వారా శాంతియుతంగా భారత దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని, బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టే ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన గాంధీజీ గొప్ప మహనీయుడని అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టికొండ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదా నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ, ఎస్.కె గఫూర్, కొమ్మినేని రంగయ్య, సోలా రామారావు, శ్రీ పాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలను బుధవారం, ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, వ్యాపారవేత్తలు గుర్రం పూర్ణ చంద్ర రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా శాంతియుతంగా భారత దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని, బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టే భారతీయులకు స్వేచ్ఛ వాయువులు అందిం చడంలో ప్రధానపాత్ర పోషించిన గాంధీజీ గొప్ప మహనీయుడని, అన్నారు అనంతరం మండల కేంద్రంలోని శాంతి నిలయంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు రంగా నాగేశ్వరరావు తెల్లాకుల శ్రీనివాస్, రాయపూడి శ్రీ ను ,మిరియాల రవి,చెడే జనార్ధన్, చన్నా భాను,కలవల బాబు, పోపూరి శేషు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నివాళులర్పించిన జనసేన నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భముగా కేపీహెచ్ బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ -1 గాంధీ విగ్రహం వద్ద కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు నేతృత్వంలో జనసైనికులు గాంధీ విగ్రహమునకు పటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండల దయాకర్ , కూకట్పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ , గడ్డం కిషోర్ నాగరాజ్ , డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ , దాసరి వెంకట్ ,అడబాల షణ్ముఖ , పోలే బోయిని శ్రీనివాస్ ,పులగం సుబ్బు, నరేష్ ,సూర్య, క్రాంతి,గోపికృష్ణ ,చలపతి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల తహసీల్దార్ కార్యాల యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఘనంగా నిర్వహించారు, అనం తరం తహసీల్దార్ మాట్లాడుతూ సత్యం అహింస మార్గాలతో మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. మనలో ఉన్న అసహనాన్ని, అశాంతిని పారద్రోలేందుకు మహాత్మాగాంధీ బోధనలు ఎంతగానో దోహద పడతాయని, గాంధీ మార్గదర్శకాలను మనమంతా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, గుగులోత్ లక్ష్మణ్, చీరల రమాదేవి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సేవలు మరువలేనివి




**నగర మేయర్ దండు నీతూ కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కార్మికుల సేవలు మరువలేనివని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించిన కార్మికులకు, చెత్త వాహనాలు నడిపే డ్రైవర్స్, శానిటేషన్ పర్యవేక్షకులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అందించే సేవలు ఎంతో విలువైనయని, నగర ప్రజల ప్రజారోగ్యం దృశ్య ఉదయాన్నే మేల్కొని స్వచ్ఛ నిజామాబాద్ నగరంగా తీర్చిదిద్దడానికి ఏంతో కృషి చేస్తున్నారని విలువైన సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద మకరంద్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, అదనపు కమిషనర్ శంకర్, ఇంజనీర్లు, పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్మికులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండగ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండగ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీమణి వడ్డేపల్లి యామిని అన్నారు. కూకట్ పల్లిలో లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక అన్నారు. బతుకమ్మ అంటే పూల పండుగ అని, తెలంగాణలో దశాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ పండగల్లో పెద్దపీట వేస్తాయని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
03-10-2024



# సమిష్టి కృషితో వ్యవస్థలకు మేలు








### సమన్వయంతో ఫలితాలు..
### అందరి శ్రమ ఫలితమే
### లోక్ అదాలత్ సక్సెస్ మీట్ లో జిల్లాజడ్జి, పోలీస్ కమిషనర్

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమన్వయంతో అనుకున్న ఫలితాలు సాధించవచ్చని నిజానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయిన నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లోని సమావేశపు హాల్ లో నిర్వహించిన లోక్ అదాలత్ సక్సెస్ మీట్ లో ఆమె ప్రధానోపన్యాసం చేశారు. వినాయక చవితి పండుగ నవరాత్రులలో బందోబస్తు విధులలో తీరిక లేకుండా ఉన్న ఆ తరువాత లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి పోలీస్ శాఖ చాలా శ్రమించిందని ఆమె ప్రశంసించారు. పన్నెండు వేల రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది నిరంతరం శ్రమిస్తు సమన్వయ పర్చుకుని తక్కువ సమయంలో ఎక్కువ క్రిమినల్ కేసుల పరిష్కారంలో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. కక్షిదారులను కేసుల రాజీ విషయంలో సమన్వయ పర్చుకుని కోర్టుల మెట్ల వరకు వారిని తీసుకుని రావడం లోక్ అదాలత్ చైతన్య దీప్తికి నిదర్శనమని జిల్లాజడ్జి తెలిపారు. జ్యూడిషియరి, పోలీస్ శాఖ మధ్య సమన్వయం భవిష్యత్ లోక్ అదాలత్ లకు ప్రేరణగా నిలవాలని ఆమె ఆశించారు. పోలీస్ కమిషనర్ కలమేశ్వర్ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారమే పోలీస్ శాఖ సమన్వయం చేసుకుని లోక్ అదాలత్ విజయంలో తన పాత్రను పోషించిందని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత, నేర రహిత వ్యవస్థ పట్ల లక్ష్యం లోక్ అదాలత్ కు మార్గం చూపించిందని అన్నారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులను ఫిర్యాదుదారులు, బాధితులు కలిసి పరిష్కరించుకునే విధానంలో పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చామని తెలుపుతూ ఆ దిశగా పోలీసులు విజయవంతం అయ్యారని అన్నారు. సైబర్ నేరాలలో క్రియాశీలకంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచినట్లు ఆయన తెలిపారు. లోక అదాలత్ పయనంలో జ్యూడిషియరీ, పోలీస్ శాఖ మధ్య సమన్వయం కొనసాగాలని అంతిమంగా సమాజంలో వ్యక్తుల మధ్య వ్యక్తిగత కక్షలు ఉ ండకుండా సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ విధులు నిర్వహిస్తుందని పోలీస్ కమిషనర్ కలమేశ్వర్ ఆకాక్షించారు. సక్సెస్ మీట్ సమావేశ అనంతరం పోలీసు అధికారులకు, పోలీస్ కానిస్టేబుల్ కు జిల్లా జడ్జి, పోలీస్ కమిషనర్ ప్రశంస పత్రాలు అందజేశారు. సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (అడ్మినిస్ట్రేషన్) కోటేశ్వరరావు, అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (ఎ ఆర్) శంకర్ నాయక్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు రాజా వెంకట రెడ్డి, వెంటేశ్వర్ రావు, శ్రీనివాస్, ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నారాయణ, ఎస్ బి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మి నర్సయ్య, అసిస్టెంట్ పోలీస్ ప్రాసిక్యూటర్స్ మహమ్మద్ రహీమొద్దీ న్, రాజేష్ గౌడ్, రాణి, జిల్లా కోర్టు లైజన్ అధికారి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం ఇమేజ్ స్కూల్ విద్యార్థుల విరాళం





### రూ.16,116ల చెక్కును కలెక్టర్ కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితుల సహాయార్ధం జిల్లాలోని జానకం పేట్ లో గల ఇమేజ్ స్కూల్ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. మహాత్ముని జయంతి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి, వరద బాధితుల సహాయార్థం రూ. 16,116 విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పాఠశాల నిర్వాకులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర మేయర్ దండు నీతు కిరణ్, ఇమేజ్ స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం





### జయంతి వేడుకల్లో కలెక్టర్, మేయర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. జాతిపిత చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సీఐని సన్మానించిన టీజీవీపి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ రూరల్ నూతన సీఐ విజయ్ ను బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. సమస్య ఏమైనా ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ , నాయకులు నిఖిల్ , విగ్నేష్ , అనిల్ , తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం వరద బాధితులకు చిన్నారుల చేయూత

### కలెక్టర్ కు 16వేలు అందజేసిన ఇమేజ్ స్కూల్ విద్యార్థులు..అభినందించిన పలువురు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



చిన్నారుల చిట్టి చేతులతో ఖమ్మం వరద బాధితులకు పెద్ద సహాయం చేశారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వరదభాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 16వేల 116 రూపాయల చెక్కును అందజేశారు.గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు పాఠశాల మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి బుధవారం చెక్కును అందజేశారు.ఈమేరకు గాంధీ వేషధారణలో ఉన్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శైలజ మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది,ఆధ్వర్యంలో గాంధీ జయంతి రోజున అనాథ ఆశ్రమాలకు వృద్ధాశ్రమాలకు నగదు రూపేణా,వస్తు రూపేణా విరాళాలు అందజేయడం జరుగుతుందన్నారు.గతంలో కేరళ వరద బాధితుల సహాయార్ధం సహాయ నిధికి నగదును అందజేయడం జరిగిందని,ఈసంవత్సరం ఖమ్మం జిల్లాలో వరదలవల్ల ఇబ్బందులు పడ్డ వరదబాధితుల సహాయార్థం విరాళాలు అందజేశామన్నారు.గత 15 సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు తమ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇక మున్ముందు కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ నాగరాజు,ఉపాధ్యాయులు మమత, శివకుమార్, యోగేశ్వర్, జమున, హారిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకొని బుధవారం బోధన్ పట్టణంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూము పద్మా మాట్లాడుతూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహసిల్దార్ విట్ఠల్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యా దామోదర్, డిసిసి డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, శ్రీకాంత్ గౌడ్, నాయకులు అల్లె రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఎడపల్లి మండలంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి






టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం మహాత్మాగాంధీ 155వ జయంతిని,మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతులను ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు మాజీ ఎంపీపీ,మాజీ జడ్పీ వైస్ చైర్మన్,ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచులు, యువకులు, గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ మేరకు కుర్నాపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈనేపథ్యంలో వైశ్య సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా వైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ...దేశానికి స్వాతంత్రం సిద్ధించడానికి మహాత్మాగాంధీ అనేక ఉద్యమాలను నిర్వహించాడని,శాంతి అహింసా ద్వారా పోరాటం చేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన గొప్ప మహానీయుడని కొనియాడారు.ఈసందర్భంగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఇంత గొప్ప పోరాటాలు చేసి మన దేశాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటింపజేసిన మహనీయుని స్మరిస్తూ ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు,పలు సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## మంధర్నలో గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

సాలూర మండలం మందర్న గ్రామంలో ఆదివారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సహకార సంఘ అధ్యక్షులు రవి, కారోబార్ గంగాధర్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. గాంధీ వల్లనే గ్రామాలు అభి వృద్ధి చెందుతున్నయని అన్నారు.అనంతరం గ్రామంలో విశేష సేవలు అందించిన కారోబర్ గంగాధర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ సుభాష్ పటేల్,మాదిగ దండోరా అధ్యక్షులు వాగమర్ నాగురావు, సందీప్, రాము జ్ఞానేశ్వర్, సందీప్, డాక్టర్ రాము, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లి కారోబార్ తొలగింపుపై గ్రామస్తుల ఆగ్రహం





## గ్రామసభకు గైర్హాజరైన ప్రత్యేక అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామంలో కారోబార్ ను ఎలాంటి ఆరోపణలు లేకుండా విధుల్లో నుండి తొలగించారని పంచాయతీ కార్యదర్శితో గ్రామస్తులు గొడవకు దిగారు. మండలంలోని కుర్నపల్లి గ్రామంలో గాంధీ జయంతి అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించల్సిన ప్రత్యేక అధికారి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్ సింగ్ సమావేశానికి గైరజయ్యారు.ప్రత్యేక అధికారి గైర్హాజరు పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈసందర్భంగా గత పది సంవత్సారాల నుండి పంచాయతీ కారోబార్ గా విధులు నిర్వర్తిస్తున్న పాండు ఎలాంటి తప్పిదాలు లేకున్నా కొందరు వ్యక్తులు అతనిపై తప్పుడు ఆరోపణలతో అధికారులకు పిర్యాదు చేసి రాజకీయ ఒత్తిళ్లతో అతనిని విధుల నుండి తొలగించేలా చేశారని గ్రామస్తులు మండిపడ్డారు.ఎటువంటి తప్పు చేయని కారోబార్ పాండు ను తిరిగి విధుల్లోకి తీసుకునే విధంగా తీర్మానం చేయాలని గ్రామస్తులు కోరగా అందుకు పంచాయతీ కార్యదర్శి ససేమిరా అనడంతో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి సురేష్ తీరుపై ఆందోళనకు దిగారు.వెంటనే గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రి భర్త రవీందర్ గౌడ్ జిల్లా పంచాయతీ అధికారితో చరవాణిలో పంచాయతీ కార్యదర్శి తీరును వివరించారు.దాంతో పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామ సభలో గ్రామ ప్రజలు చెప్పినట్టు తీర్మానం చేశారు. ఈ సంధర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... కారోబార్ పాండు ను వెంటనే విధుల్లోకి తీసుకొని ఆయనకు న్యాయం చేయాలని లేని యెడల గ్రామ ప్రజలంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అయితే గ్రామంలో మరొక వర్గం కారొబార్ పాండు అనేక పొరపాట్లు చేసా దని,అతన్ని విధుల్లోకి ఎలా తీసుకొంటారని ప్రశ్నించారు. ఒక వేళ గ్రామానికి కారొబార్ అవసరమైతే గ్రామంలో అనేక మంది ఉన్నత చదువులు చదివిన యువకులున్నారని వారిని నియమి ంచుకోవచ్చని సూచించారు.దీనిపై జిల్లాస్థాయి అధికారుల నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని సెక్రటరీ తెలిపారు.

## టైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్టులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

క్యూరియస్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిభవంతులైన క్రీడాకారులకు కలర్ బెల్టుల ప్రధానోత్సవం చేశారు. బుధవరం వినాయక్ నగర్ లో గల యోగ భవనంలో క్యూరియస్ తై క్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. క్రీడలు అత్యంత అవసరమని తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, పరిశీలనాత్మక దృష్టి పెరుగుతుందని కార్యక్రమ అతిథులు జిల్లా మార్కెట్ కమిటి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, గిరిజన శక్తి నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ రాంచ ందర్ నాయక్, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ప్రెసిడెంట్ సాయి బసవ, అడ్వైసర్ ఆకుల ప్రసాద్, నవతే కిషోర్ పేర్కొన్నారు. క్యురియస్ తైక్వాండో అకాడమి వ్యవస్థాపకుడు వినోద్ నాయక్ ఈ సందర్భంగా తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల సాహసోపేతమైన తైక్వాండో ప్రదర్శన అందరిని అలరి ంచాయి. ఇందులో భాగంగా 150 మంది విద్యార్థులకు బెల్ట్ ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ మాస్టర్ వినోద్ నాయక్, రాకేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధి, శాస్త్రిలకు ఘన నివాళులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మ గాంధి, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ గాంధీ చూపిన బాటలో బిసి లకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలుకు పోరాటం చేస్తామని, వెంటనే బిసి కుల గణన సర్వే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కొట్టూరు రమేష్, ఉపాధ్యక్షులు శ్యామ్ ప్రసాద్, బాబు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ డంపింగ్ యార్డ్ ను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రూర్బన్ పథకంలో భాగంగా 50లక్షల రూపాయలతో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎడపల్లి మండల కేంద్రంలో నిర్మించిన మోడ్రన్ డంపింగ్ యార్డ్ ను బుధవారం అడిషనల్ కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడ్రన్ డంపింగ్ యార్డ్ నిర్మించడం వల్ల గ్రామానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం వల్ల పర్యావరణ పరిరక్షణకు అడుగులు పడతాయని అన్నారు.గ్రామాల్లో లభించే వేస్ట్ ప్లాస్టిక్ ను పంచాయతీలు సేకరించి మోడ్రన్ డంపింగ్ యార్డుకు తరలిస్తే ఆదాయం సమకూరుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ వల్ల మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు మోడ్రన్ డంపింగ్ యార్డ్ ఎంతో దోహదపడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ మోడర్న్ డంపింగ్ యార్డు నియొకవర్గంలో సుమారు25 గ్రామాలకు ఉపయోగ పడుతుందని, వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ వల్ల ప్లాస్టిక్ ప్రాసెసింగ్ జరిగి ప్లాస్టిక్ రా మెటీరియల్ తయారవుతుంది అన్నారు. అంతేకాకుండా ఎడపల్లి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓక్యాంటీన్ ను సైతం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, ఐకెపి ఎపిఎం సాయిలు, ఏపీవో శ్రీవాణి, జడ్పీ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్,ఎడపల్లి, జైతాపూర్ గ్రామాల సహకార సంఘాల అధ్యక్షులు పోల మల్కారెడ్డి, కరటూరి సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజ్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, స్వయం సంఘాల మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రీ లకు బార్ అసోసియేషన్ నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధామంత్రి భారత రత్న లాల్ బహుదూర్ శాస్త్రీ లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. నిజామాబాద్ నగరంలోని గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ దేశ వలసపాలకు వ్యతిరేకంగా అహింసాయుత ఉద్యమం నడిపి ప్రపంచ దేశాలకు గాంధీ మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్మించి, దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన అనంతరకాలంలో భారతదేశ ప్రధానమంత్రిగా లాల్ బహదూర్ శాస్త్రీ దేశ ప్రగతినిర్మాణానికి నూతన ఒరవడులు తీర్చిదిద్దారని జైజవాన్ జై కిసాన్ అనే నినాధం దేశ ప్రజల అభివృద్ధి చెందిపనిచేశారని కొనియాడారు జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, ప్రభుత్వ న్యాయవాది వెంకట రమణ గౌడ్, న్యాయవాదులు మానిక్ రాజు, ఆశా నారాయణ, లక్ష్మి నారాయణ, సురేష్ బొల్లివార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆద్వర్యంలో మహత్మా గాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశానుసారంగా అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి ( ఎ.ఆర్) మాట్లాడుతూ గాంధీజి అనుసరించిన అహింస, సత్యాగ్రహం, ప్రజలకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. కులం, మతం, లింగ విభేదాలను పట్టించుకోకుండా అంతా సర్వసమానులేనని ఆయన బోధించారు. మహత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని, పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్, బషీర్, రిజర్వు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు, సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గాంధీ జయంతి వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతిపిత మహాత్మా గాంధీ జి 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ జిజిహెచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలకు తమను తాము పునఃసమీక్షించుకోవడానికి మహాత్ముడి జయంతి ఓ సందర్భంగా ఆమె అభివర్ణించారు. మహాత్ముడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడికి స్వాగత సన్నాహక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ తొలి సారి జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు బోధన్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ డెలిగేట్ గంగా శంకర్ ,బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు.పట్టణ అధ్యక్షులు పాషా,నాయకులు దాము తదితరులు పాల్గొన్నారు.

## రిమార్కు లేకుండా సర్వీస్ పూర్తి చేసుకోవడం గొప్ప విషయం

### విజయేందర్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

### భవిష్యత్తులోనూ ఈయన సేవలను వినియోగించుకుంటాం

### వీడ్కోలు కార్యక్రమంలో అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ జిల్లా రెవెన్యూ శాఖలో తహశీల్దార్ క్యాడర్ లో పదవీ విరమణ చేసిన కలెక్టరేట్ కార్యాలయ ఈ-సెక్షన్ పర్యవేక్షకుడు విజయేందర్ రెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయం అని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కొనియాడారు. విజయేందర్ రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. రెవెన్యూ శాఖ ఉద్యోగిగా విధుల్లో చేరిన విజయేందర్ రెడ్డి ఎలాంటి రిమార్క్ లేకుండా సర్వీస్ ను పూర్తి చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ సీ.సీ గా సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించడంతో పాటు ఎలాంటి బాధ్యతలు అప్పగించినా సమర్ధవంతంగా నిర్వర్తించారని అన్నారు. కాగా, విజయేందర్ రెడ్డి సేవలను భవిష్యత్తులో కూడా వినియోగించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టరేట్ లో సుదీర్ఘ కాలం పాటు వివిధ హెూదాలలో ఆయన అందించిన సేవలను సహచర అధికారులు, సిబ్బంది సైతం కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి విజయేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్. రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 03-10-2024


# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ టోర్నీకి ఎన్ జి ఎస్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా నారాయణపేటలో నిర్వహించనున్న 68వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ నవ్యభారతి గ్లోబల్ స్కూల్ కు చెందిన 7 గురు విద్యార్థులు జిల్లా జట్టులో చోటు సాధించారు. ఇందులో బాలికల విభాగంలో పిఎన్ అంజలి శివాని, మోక్ష, ఇందూజ, బాలుర విభాగంలో వరుణ్, లిఖిత్, శ్రీ వర్ధన్ ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి తెలిపారు. ఇటీవల స్థానిక డిఎస్ఏ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలబాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో నవ్యభారతి పాఠశాల జట్లు పాల్గొని బాలికల విభాగంలో 4 -1 తేడాతో కామారెడ్డి జట్టుపై విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను, కోచ్ అజ్మత్ ఖాన్ ను పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆంటోనీ, హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపాల్ సరిత ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యార్థులు నారాయణపేటలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో చూపిన ప్రతిభను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర స్థాయిలో సైతం రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ

**అనుభవ పూర్వక విద్య నేటి అవసరం**

**రిసెప్షన్ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జయని నెహ్రూ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ బాలోత్సవం ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యశాలను ప్రారంభిస్తూ రిసెప్షన్ కమిటీ చీఫ్ పాటర్న్ డాక్టర్ జయనీ నెహ్రూ విద్యార్థులకు భట్టి చదువులు కాకుండా ఆటపాటలతో చదువులు నేర్పించడం కోసం నవంబర్ 8, 9వ తేదీలలో ప్రెసిడెన్సీ పాఠశాలలో నిజామాబాద్ బాలోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి జరగాలి అంటే అనుభవ పూర్వకమైన విద్య ఉండాలని, అది కేవలం ప్రయోగాల ద్వారా, ఫీల్డ్ విజిట్స్, పరిశీలన విశ్లేషణ, నైపుణ్యాభివృద్ధి, భావోద్వేగాల నియంత్రణ, జ్ఞాన సముపార్జన జరగాలని, అందుకు ఈ బాలోత్సవంలో చేస్తూ నేర్చుకోవడం, చూస్తూ తెలుసుకోవడం వంటి పద్ధతుల ద్వారా లో కాస్ట్ - నో కాస్ట్ టీచింగ్ పరికరాల ద్వారా విద్యార్థులకు చదువు నేర్పుతామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత నర్ర రామారావు అన్నారు. బట్టి చదువులు కాకుండా సృజనాత్మకతను వెల్లివిరిసే విధంగా అనేక రకాల ఆటపాటలతో బాలోత్సవం నిర్వహిస్తున్నామని బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అన్నారు. నవంబర్ 8, 9వ తేదీలలో నిర్వహించబోయే నిజామాబాద్ బాలోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము అని, రిసెప్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేశామని, పూర్వపు నిజామాబాద్ మండలం నుంచి సుమారు 3000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని బాలోత్సవ కమిటీ కోశాధికారి కె. రామ్మోహన్ రావు వివరించారు. ఈ రెండు రోజులు జరిగే కార్యాలయంలో రిసోర్స్ పర్సన్స్ తో పాటు మాస్టర్ రిసోర్స్ పర్సన్ చంద్రయ్య, కే. నరసింహులు జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు, గగన్ కుమార్, విజయానంద రావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని జయంతికి గాంధీ భవన్‌లో

## మెగా రక్తదాన శిబిరం




టైమ్స్ఆఫ్ వార్త-హైదారాబాద్:

జాతిపిత మహాత్మాగాంధీ (అక్టోబర్2) జయంతి సందర్భంగా బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ...నాటి బ్రిటిష్ వలస పాలకులను ఈ దేశం నుంచి తరిమికొట్టి, భారతదేశానికి స్వతంత్రం తెచ్చి పెట్టిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ నాయకులందరినీ అభినందించారు. అనంతరం మిద్దెల జితేందర్ మాట్లాడుతూ... వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ కు గాంధీ, నెహ్రూ లాంటి ఎందరెందరో స్వతంత్ర సమరయోధులు, పోరాట పటిమ కలిగిన నాయకులు నాయకత్వం వహించి, భారతదేశానికి స్వతంత్రం తెచ్చిపెట్టారని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని దిగ్విజయం చేసిన కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారీ, వక్ఫ్ భూములు కబ్జాలు

- సర్కారీ, వక్ఫ్ బోర్డు భూములను కబ్జాలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు
- ఇంటి నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తు స్థిరాస్తి హక్కులు కల్పిస్తున్న సబ్ రిజిస్ట్రార్లు
- ఫాం ల్యాడ్ పేరిట ఒక్కొక్క గుంటకు రిజిస్ట్రేషన్ చేస్తున్న తహసిల్దార్‌లు
- ప్రభుత్వ రెవెన్యూ కు నష్టం కల్పిస్తున్న పట్టించుకోని కలెక్టర్లు తహసిల్దార్లు, మున్సిపల్ ఉన్నత అధికారులు.
- కబ్జాదారులపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



హైదరాబాద్ హెచ్ఎండిఏ పరిధిలోని భువనగిరి మున్సిపల్ లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూముల తో పాటు, చెరువులో కుంటలు నాలాల భూములు కనిపిస్తే చాలు రియాల్టర్ల చేతుల్లో వెళ్ళిపోతున్నాయి. రెవెన్యూ రికార్డులల్లో నమోదైన సర్వే నెంబర్ స్థిరాస్తి యజమాని పేర్లను పరిశీలించకుండా, కేవలం ఆస్తిపన్ను వసూలు కోసం గ్రామపంచాయతీలు, మున్సిపల్ అధికారులు కేటాయిస్తున్న ఇంటి నెంబర్లకు ఆధారికంగా భారీగా ముడుపులు తీసుకొని డాక్యుమెంట్ రైటర్ల చేతి చల్వతో రిజిస్ట్రేషన్లు చేయడంతో ప్రతి రిజిస్ట్రేషన్ టైటిల్స్ వివాదాస్పదంగా మారుతున్నాయని నాయకులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయ భూములకు రిజిస్ట్రేషన్లు చేసే అధికారాలు ఉన్న తహసిల్దారులు ఫాం ల్యాండ్ పేరిట నిబంధన అతిక్రమించి 125 గజాల విస్తీర్ణం కలిగిన గుంట వ్యవసాయ భూమికి రిజిస్ట్రేషన్ చేస్తూ భారీగా లంచాలు దండుకుంటున్నారని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆరోపించడం విశేషం.

వీటివల్ల ప్రభుత్వాం కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ నష్టపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. టీ నేపథ్యంలో భువనగిరి మున్సిపల్ పరిధిలో ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అస్తమానం వక్ఫ్ బోర్డ్ భూములు, ప్రభుత్వ భూములు కనిపిస్తే ఇంటి నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జాలు చేస్తున్నారని భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్ బుధవారం మీడియా ముందు ఆరోపించారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 614,615, 616 లో కలిగి ఉన్న సుమారు 6 ఎకరాల 26 గుంటల భూమి సర్కారు భూమిగా రెవెన్యూ రికార్డులో నమోదయి ఉన్నది. 1977 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల్లో పేదల గృహ నిర్మాణాల కోసం కొన్ని ప్లాట్ల పట్టాలను పంచిపెట్టింది. మిగిలిన సర్కారీ భూమి ఏనేగా ఉండటంతో అప్పట్లో ఎవరికి అసైన్మెంట్ చేయకపోవడంతో ఖాళీగా మిగిలింది. ఈ భూములను కొందరు అక్రమార్కులు కబ్జా చేసి పాత ఇంటి నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకుని లావాదేవీ లు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్ ఆరోపించారు. అయితే భారతీయ జనతా పార్టీకి చెందిన భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ఈ సర్కారీ భూములలో కలిగి ఉన్న ఏనలను చనువుచేసి రెండు సంవత్సరాల క్రితం విక్రయించేందుకు ప్రయత్నించగా



కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్

తాము అడ్డుకొని చేసిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు విచరణ చేపట్టి అట్టి భూమి కబ్జా కాకుండా చేయగలిగామని బెండ లాల్ రాజ్ వివరించారు. ఇది ఇలా ఉండగా సర్వేనెంబర్ 614, 615, 616లో కలిగి ఉన్న ఏనే భూములను చనువువేసి 2000 చదరపు గజాల సర్కారీ భూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణానికి వి తాము అడ్డుకున్నానని బెండలాల్ రాజ్ తెలిపారు. అంతేగాక గాంధీ జయంతి సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే ఖమ్మం అనిల్ కుమార్ రెడ్డి తో తాను కలిసి ఫిర్యాదు చేశానని బెండ లల్ రాజ్ తెలిపారు. ఈ మేరకు భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి స్పందించి, సర్కారీ సర్వే నెంబర్లలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి అందేకరతం కాకుండా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని తాను జిల్లా కలెక్టర్, వానికి తాసిల్దార్ తో కోరానని తెలిపారు. ప్రభుత్వ చెరువులు కుంటలు నాలాల భూములతో పాటు సర్కారీ భూములను ఖబ్జా చేసేందుకు ఎవరు ప్రయత్నించిన వదిలేది లేదని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించినట్లు తెలిపారు.

# పారిశుధ్ధ్య కార్మికులకు సన్మానం

**దుబ్బ ఏరియాలో జూట్ బ్యాగులు పంపిణీ**

**ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు**

**యువత, విద్యార్థులకు పిలుపునిచ్చిన ప్రిన్సిపల్ పి. డాక్టర్ రామ్మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ







మహాత్మాగాంధీ అడుగు జాడల్లో యువత, విద్యార్థులు నడవాలని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ విగ్రహానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, సిబిసి ఎఫ్ పిఓ బి. ధర్మ నాయక్, జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, అధ్యాపకులు కలసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్ర్య సాధనలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. దేశ ప్రజలకే కాక ప్రపంచ వ్యాప్తంగా ఆయన స్ఫూర్తి ప్రధాత అన్నారు. మహాత్మా గాంధీ సుదీర్ఘ పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆయన త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ప్రతీ ఒక్కరు ఆ మహనీయుడి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అలాగే మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ ఎస్ ఎస్, సీబీసీ, నెహ్రూ యువ కేంద్రం, కళాశాల ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవా" శ్రమదానం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు఍

**సఫాయి కార్మికులకు సన్మానం**

గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సఫాయి (పారిశుధ్య) కార్మికుల సేవలను కొనియాడుతూ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యాన వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా చిరు సత్కారం చేశారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కళాశాల ఆధ్వర్యంలో దుబ్బ ఏరియాలో జూట్ బ్యాగులు ఉంచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్వైకే కోఆర్డినేటర్ బీ. శైలి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీక్, రంగరత్నం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ. వెంకట రమణ, జి. నాగ జ్యోతి, జి. సుధాకర్ రావు, ఎం. నరేష్, ఎం. దస్తప్ప, ఎం. రజిత, ఎన్ సిసి అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలింటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రావినూతల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు వివిధ అంశాలపై గ్రామస్తులతో చర్చించారు, వారం రోజులుగా,మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని గ్రామ ప్రజలు తెలపగా పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చే విధంగా చూస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటి కొండ రామకృష్ణ, చేబ్రోలు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు, కొమ్మినేని ఉపేందర్, ఎస్ కే వజీర్, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, ఎస్ కే జానీ, శ్రీపాటి నాగరాజు, ఎస్ కే బడే, బంధం సైదులు, కొమ్మినేని రంగయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కొమ్మినేని సీతయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ లావూరి శ్రీను,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి, నాయుడు వెంకటరమణ,బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరీదు పుల్లయ్య, నారాయణ, నాగయ్య, బాబు, ఏసు, లింగమూర్తి, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 03-10-2024
9

# కుల రహిత సమాజమే కెవిపిఎస్ లక్ష్యం

## మండల కేంద్రంలో ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





మండల కేంద్రంలో (కెవిపిఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ సమావేశం బుధవారం మంద సత్యానందం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, మాట్లాడుతూ.ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలను ఈనెల 2 నుండి 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ జెండా ఆవిష్కరించారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించిందని జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, స్మశాన వాటికల 1235 జీవోలను సాధించిందని. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ ఎట్రా చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండమవుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ సీనియర్ నాయకులు యేసుపోగు బాబు,ఉప్పర శ్రీను, జాన్ సైమన్, మాజీ ఎంపీటీసీ తల్లూరి బాబు, పేరాబత్తిని ప్రకాష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు పెద్ద ప్రోలు రామారావు మిరియాల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ... అహింస యుతముగా మహాత్మా గాంధీ సాధించిన స్వాతంత్రోద్యమ ఫలితాల ద్వారానే మనమందరం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని కొనియాడారు. అదే విధంగా అందరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని తన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు హేమ నాయక్, జిల్లా బాధ్యులు సత్యనారాయణ, చిరంజీవి, సందీప్, నాగేశ్వరరావు, భాను ప్రకాష్ తదితర జిల్లా సంఘ నాయకులు పాల్గొన్నారు.ల

# నాకు కుటుంబం, భార్యాపిల్లలు లేరా?



**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖ తమకు సంబంధం లేని వ్యవహారంలో తమపై ఏడుస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. కొండా సురేఖపై సోషల్ మీడియా పోస్టింగ్‌లతో తమకు సంబంధం లేదని, కొండా సురేఖ ఏడిస్తే తమకేం సంబంధం అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో కెసిఆర్‌పై, తమపై దాడి చేయలేదా..? దారుణంగా మాట్లాడలేదా అని నిలదీశారు. తాను హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేశారని కొండా సురేఖ అనలేదా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఎవరిపై దాడి జరగలేదని అన్నారు.నాకు కుటుంబం.. భార్య.. పిల్లలు లేరా..? అని కెటిఆర్ అడిగారు. మొదట.. మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు సిఎం రేవంత్ నోరును ఫినాయిల్‌తో కడగాలని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే థర్డ్ రేట్ మాటలు మాట్లాడారని మండిపడ్డారు. చేతకాకనే కాంగ్రెస్ తమపై దాడులు చేయిస్తోందని మండిపడ్డారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేకనే దాడులు చేయిస్తోందన్నారు. మూసీ బాధితుల కోసం గురువారం ఎల్.బి.నగర్‌కు వెళుతున్నామని.. కాంగ్రెస్ వాళ్ళుఅడ్డొస్తే ఏం చేయాలో అది చేస్తామన్నామని అన్నారు. మా ఆత్మరక్షణ కూడా మేము చూసుకోవాలి కదా అని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## మర్యాద ఇచ్చి పుచ్చుకోవడంలో ఉంటుంది: సబితా ఇంద్రారెడ్డి

కెటిఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదని మండిపడింది. ఈ మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు.కెటిఆర్ గురించి కొండా సురేఖ మాట్లాడింది ఆక్షేపణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. మర్యాద ఇచ్చి పుచ్చుకోవడంలో ఉంటుందని మంత్రి కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదని, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదని ఆక్షేపించారు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లు గురించి మాట్లాడాలని, సమాజానికి ఆదర్శంగా ఉండాలని సబిత తెలిపారు. కొండా సురేఖ చేసిన ఆరోపణతో కెటిఆర్ తల్లి, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా అని ప్రశ్నించారు. వాళ్లు ఆడబిడ్డలు కారా..? ఒక తోటి మహిళగా ఆలోచించారా..? అని అడిగారు.

# దేశంలో ప్రగతి శీల భావజాల వ్యాప్తికై ఉద్యమాలు ఉధృతం

## పి.డి.ఎస్.యు. జాతీయ కోఆర్డినేషన్ కన్వీనర్ ప్రియం బాసు

## వివిధ రాష్ట్రాల విద్యార్థి సంఘాల విలీనంతో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్ యూనిటీ పీ.డి.ఎస్.యు. ఏర్పాటు

టైమ్స్ఆఫ్ వార్త-హైదారాబాద్:



జీనా హై తో మర్నా సిఖో, కదమ్ కదమ్ పర్ లడ్నా సిఖో' - కామ్రేడ్ జార్జ్ రెడ్డి ఆలోచన ఆధారంగా, భారతదేశ నలుమూలల నుండి ప్రగతిశీల, విప్లవ విద్యార్థులు, వివిధ సంఘాలు, సమూహాలు లేదా సంస్థలుగా విడిపోయి, ఒక సంస్థగా ఏర్పడ్డారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేసేందుకు సిద్ధం అయ్యాయి. బుధవారం హైదరాబాద్ లోని మార్ఖ్ భవన్, విద్యానగర్ నందు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేయడానికి, 1,2 అక్టోబర్, 2024న 8 వేర్వేరు రాష్ట్రాల నుండి 52 మంది విద్యార్థి నాయకులు, అఖిల భారత విద్యార్థి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యతా ప్రశ్నపై చర్చించారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ (పి.డి.ఎస్.యు)ని ఆల్ ఇండియా లెవల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్‌గా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 14 మంది సభ్యులతో ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కమిటీతో పాటు కన్వీనర్, 3 సభ్యులతో డ్రాఫ్టింగ్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ అఖిల భారత సమావేశంలో, న్యూ అస్సాం స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ అస్సాం, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్, ఆల్ ఇండియా రివల్యూషనరీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ కలిసిపోయాయి. కర్ణాటక, మహారాష్ట్ర, న్యూఢిల్లీ, ఒడిశా నుండి విద్యార్థి కార్యకర్తలు కూడా ఈ ప్రక్రియలో చేరారు. కొన్ని రవాణా సమస్యల కారణంగా కేరళ, తమిళనాడు, జార౦ండ్, త్రిపుర, పంజాబ్ విద్యార్థి నాయకులు పాల్గొనలేకపోయినప్పటికీ, వారు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసారు. రాబోయే రోజుల్లో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ ఈ రాష్ట్రాల్లో కూడా తన పనిని విస్తరిస్తుందని తెలిపారు. ఆల్ ఇండియా మీట్ నుండి, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ విద్యను ప్రైవేటీకరించే, వాణిజ్యీకరించే, కార్పొరేటీకరించే, కాషాయీకరించే, వర్గీకరణ చేసే నూతన జాతీయ విద్యా విధానం 2020కి వ్యతిరేకంగా పోరాడాలని తీర్మానించింది. ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన పనులతో సహా విద్యా రంగంలో బడ్జెట్ లో కోతలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అవినీతి, అవకతవకలకు నిలయంగా మారిన ఎన్.టీ.ఎ., నీట్ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తుంది. ప్రతి ప్రభుత్వ లేదా ప్రభుత్వ-సహాయక సంస్థలలో అన్ని ఖాళీలను భర్తీ చేయడానికి వార్షిక ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది. లింగం, కులం, మతం, జాతీయత లేదా భాష ఆధారంగా ఏ విద్యార్థి లేదా ఏ వ్యక్తిపైనైనా వివక్షత జరిగినట్లయితే దానికి వ్యతిరేకంగా పోరాడాలని పీ.డి.ఎస్.యు. నిశ్చయించుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని ఆర్.జీ.కార్ హాస్పిటల్, మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య ఘటనపై సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ ఆఫ్ తిలోత్తమ కోసం జరుగుతున్న ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ, ఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేసింది. ప్రతి విద్యా సంస్థలో జీ.ఎస్. క్యాస్ ని సమర్ధవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. యుఏపీఏ, ఎన్ఐఎ మొదలైన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పీ.డి.ఎస్.యు యొక్క ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లను సాధించడానికి ఒక ఐక్య, బలమైన అఖిల భారత స్థాయి సంస్థ అవసరమని పీ.డి.ఎస్.యు. గుర్తించింది. ఆల్ ఇండియా విద్యార్థి కార్యకర్తల సమావేశం, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ ఏర్పాటు కోసం మొదటి అడుగు వేయడం జరిగింది. అందరికీ ఉచిత, సార్వత్రిక, లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విద్య కోసం పోరాడేందుకు ప్రతి ప్రగతిశీల, ప్రజాస్వామ్య, విప్లవ, దేశభక్తి, లౌకిక, విద్యార్థి సంఘం లేదా సమూహం, సంస్థలతో ముందుకు సాగాలని, ఐక్యం కావడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలో అందరికీ సురక్షితమైన ఉపాధి, సంపూర్ణ ప్రజాస్వామిక హక్కులకై ఉద్యమించాలి. సమాజంలో అణచివేత, వివక్ష లేదా దోపిడీ నుండి విముక్తి చేయడానికి మేము కలిసి పోరాడతామని తెలిపారు.

## పి.డి.ఎస్.యు.ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ

ప్రియం బాసు- కన్వీనర్, పెద్దింటి రామకృష్ణ (తెలంగాణ), నామాల ఆజాద్ (తెలంగాణ), బి.నరసింహారావు(తెలంగాణ), భవానీ (ఒడిశా), రాజేష్ (ఆంధ్రప్రదేశ్), పవిత్ర (ఆంధ్రప్రదేశ్), మనోజ్ (అస్సాం), నయన్ (అస్సాం), అనిందిత (పశ్చిమ బెంగాల్), అహిర్ (పశ్చిమ బెంగాల్), తిమ్మన్న (కర్ణాటక), తిరుపతి (ఢిల్లీ), హన్మంత్ హండే (మహారాష్ట్ర), వాళ్ళతో పాటు కేరళ,పంజాబ్, త్రిపుర, తమిళనాడు, జార౦ండ్ లకు 5 కో అప్షన్ సభ్యులకు అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీ.డి.ఎస్.యు. ఆలిండియా కన్వీనర్ ప్రియం బసు కమిటి సభ్యులు పీ.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, పెద్దింటి రామకృష్ణ ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, మనోజ్ టిక్రి అస్సాం, అనిందిత, ధ్రువ జ్యోతి, పశ్చిమ బెంగాల్, భాస్కర్ పీ.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు మహేందర్, నాయకులు మధుసూదన్, శ్రీహరి, సంజీవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లను కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికి లేదు



(మొదటి పేజీ తరువాయి)..

మూసీ సుం దరీకరణ పేరుతో పరివాహ క ప్రాంతాలలో పేదల ఇల్లు కూలగొట్టాలని కాంగ్రెస్ ప్రభు త్వం కుట్ర చేస్తుందన్నారు. ప్రజలకు ప్రభు త్వం ఇచ్చిన భూమి కాదు.. ప్రజలు తమ కష్టార్జితం ఒకొక్క ఇటుక పేర్చుకొని ఇల్లు క ట్టుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఇల్లు కావని మం డిపడ్డారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ మూసీ సుందరి కన్నా పేరుతో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్‌ను చైర్మన్ చేసి అప్పుడు కూడా ఇదే తరహాలో ఇళ్లకు మార్కింగ్ చేశారని తెలిపారు. గత 10 సంవత్సరాలలో బి ఆర్ఎస్ వారు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇ స్తామంటే నాన్చివేత ధోరణితో మభ్య పెట్టారని ఒక్కరికి కూడా ఇల్లు ఇచ్చింది లేదన్నా రు. పేదవాడి సమాధులపై మొక్కలు పెట్టి సుందరీకరణ చేయాలనుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు. కాం గ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణకు రూ. లక్ష 50 వేల కోట్లు ఖర్చు పెడతామంటుందని, నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అందులో రూ.50 వేల కోట్లతో ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. పేద ల ఇల్లు కూలుస్తామంటే ఊరుకునే ప్రస క్తే లేదని కేంద్ర మంత్రి ఘాటుగా సమాధా నం చెప్పారు. మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజె పి గోల్నాక డివిజన్ అధ్యక్షుడు మూల రవీందర్ గౌడ్, బిజెపి నాయకులు, పెద్ద ఎత్తున బాధితులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ వద్ద 317 జీఓ బాధితుల నిరసన

గాంధీ భవన్ వద్ద 317 జీఓ బాధితులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 9వ తేదీన నియామక పత్రాలు కూడా అందజేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే 317 జీఓ బాధితులు 'ఛలో గాంధీభవన్' పేరుతో కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా బుధవారం నాంపల్లిలోని గాంధీభవన్ ఎదుట ఉపాధ్యాయులు, ఉద్యోగులు ధర్నాకు దిగారు. తమ సమస్యలకు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో వారు ఆందోళన నిర్వహించారు. సిఎం రేవంత్ రెడ్డి 317 జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు 317 జీఓను సమీక్షిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా తమ సమస్య పరిష్కరించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024 డిఎస్సీ అభ్యర్థులు నియామకం అయిన తర్వాత తమను సర్దుబాటు చేసేందుకు ఖాళీలు ఉండవని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే వారి నియామకాలకు ముందే తమను స్థానికత ఆధారంగా జిల్లాలకు పంపించాలని ఉపాధ్యాయ, ఉద్యోగులు డిమాండ్ చేశారు.

# తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం తోషిబా ప్రధాన కార్యాలయం, పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర, కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు : తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు, నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు. తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన : ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు.

తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ, రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066